సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**ఆగష్టు 16, 2019**

**బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సెక్షన్ 35ఎ తో పాటు సెక్షన్ 56 క్రింద నిర్దేశాలు – ది మాపుసా అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆఫ్ గోవా లిమిటెడ్, గోవా – నిర్దేశాల అవధి పొడిగింపు**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సెక్షన్ 35 ఎ (1) తో పాటు సెక్షన్ 56 క్రింద రిజర్వు బ్యాంకు ది మాపుసా అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆఫ్ గోవా లిమిటెడ్, గోవా కు, జులై 24, 2015 వ తేదీన జారీ చేసిన డైరెక్టివ్ ద్వారా, నిర్దేశాలను జారీచేసింది; ఇవి ఎప్పటికప్పుడు సవరణ పొందుతూ, క్రితంసారి ఫిబ్రవరి 15, 2019 వ తేదీ డైరెక్టివ్ ద్వారా ఆగష్టు 18, 2019 వ తేదీ వరకు పొడిగింపబడ్డాయి.

ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ది మాపుసా అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆఫ్ గోవా లిమిటెడ్, గోవా కు, జులై 24, 2015 వ తేదీన జారీ చేయబడి మరియు ఎప్పటికప్పుడు సవరణ పొందబడిన ఈ డైరెక్టివ్ అమలు అవధి ని మరో మూడు నెలలపాటు పొడిగించడం అవశ్యకమని భారతీయ రిజర్వు బ్యాంకు భావిస్తున్నది. తదనుగుణంగా, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సెక్షన్ 35 ఎ (1) తో పాటు సెక్షన్ 56 ప్రకారం తమకు సంక్రమించిన అధికారాలతో భారతీయ రిజర్వు బ్యాంకు ఇందుమూలంగా నిర్దేశిస్తున్నది; ది మాపుసా అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆఫ్ గోవా లిమిటెడ్, గోవా కు జారీచేయబడిన జులై 24, 2015 వ తేదీ డైరెక్టివ్ చెల్లుబాటు ఎప్పటికప్పుడు పొడిగింపబడుతూ ఇంతకుమునుపు ఆగష్టు 18, 2019 వరకు పొడిగింపబడి; మరో మూడు నెలలబాటు ఆగష్టు 19, 2019 నుండి నవంబర్ 18, 2019 వ తేదీ వరకు సమీక్షకు లోబడి ఆ బ్యాంక్ కు దీని వర్తింపు కొనసాగుతుంది.

ఎప్పటికప్పుడు సవరణ పొందుతున్న పై సూచించబడిన డైరెక్టివ్ లోని అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులలో ఎటువంటిమార్పు లేదు.

**యోగేష్ దయాళ్**
**చీఫ్ జనరల్ మేనేజర్**

**పత్రికా ప్రకటన: 2019-2020/445**